క్లుప్తంగా

కరెంటు ఉండని ప్రాంతాలు

కుషాయిగూడ: మరమ్మతుల కారణంగా చర్లప ల్లి సబ్‌స్టేషన్ -1 పరిధిలో ఆదివారం పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ పృథ్వీరాజ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పారిశ్రామికవాడకు చెందిన మూడు ఫీడర్ల పరిధిలోని డైనటిక్ టూ హెచ్ఎంఏ, శక్తి ఇండస్ట్రీ టూ ఆంధ్రాబ్యాంక్, ఎస్‌బీఐ టూ గోల్డ్‌స్టోన్, ఎస్ఎస్‌జే పాలి ఫిలిమ్ టూ ఏపీఎం ఎల్ మెక్, రాఘవేంద్ర కంటైనర్ టూ విశ్వజిత్ ఇండస్ట్రీస్, పద్మజా పాలిమర్స్ టూ ఫేజ్-1 ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఉండదన్నారు.

నేటినుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ మంగాపురం కాలనీలో వెంకటేశ్వర స్వామి ఆలయ శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.వెంకన్న తెలిపారు. ఈ నెల 30 వరకు కొనసాగే బ్రహ్మో త్సవాల సందర్భంగా పూజా కార్యక్రమాలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. 27న సాయంత్రం 6:30 గంటలకు శ్రీవారి కళ్యాణ మహోత్సవం ఉంటుందన్నారు.

ఆకట్టుకున్న ఎడ్యుఫెయిర్



మేడిపల్లి: అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఎడ్యుఫెయిర్‌ను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ పరిశోధక సంస్థ సీసీఎంబీ సీనియర్ సైంటిస్ట్ డా.బి.కిరణ్‌కుమార్ హాజరయ్యారు. హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ సునీత, ప్రధానోపాధ్యాయులు నళినీ జయ, నీలిమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

గౌతంనగర్: డివిజన్ జ్యోతినగర్‌లోని న్యూలిల్లీ మోడల్ స్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన, ఫుడ్‌ఫెస్ట్ ఆకట్టుకుంది. కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వ విశ్వాసి కాలేజ్ ఆఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇర్ఫాన్ ఉల్ హక్, పాఠశాల కరస్పాండెంట్ షేక్ సయ్యద్ అహ్మద్, ప్రిన్సిపల్ హాజ్రా రజిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

- సాక్షి వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం..
- రోడ్డు కబ్జాను పరిశీలించిన అధికారులు?
- అలా వచ్చి నిమిషాల్లోనే వెళ్లిపోయారు
- టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై గరంగరం
- ఆందోళనకు సిద్ధమవుతున్న స్థానికులు



10 ఫీట్లు ముందుకు వచ్చిన ప్రహరీ

కుషాయిగూడ: కళ్ల ముందే రోడ్డు కబ్జా కనిపిస్తున్నా అధికారుల్లో చలనం లేదు. కబ్జాకు గురైన ప్రభుత్వ రోడ్డును పరిరక్షించాలంటూ స్థానికులు ఆధారాలతో సహా పలుమార్లు వేడుకున్నా ఫలితం లేదు. రోడ్డు కబ్జాకు గురైందని, అధికారులూ ఇదేం తీరు అంటూ 'సాక్షి' వరుస కథనాలు వచ్చాయి. దీంతో నోటీసులు జారీ చేశామని కొన్ని రోజులు, స్టేగింగ్ ఆర్డర్స్ ఇచ్చామంటూ మరి కొన్నిరోజులు.. అది మా పరిధి కాదంటూ.. ఆ తర్వాత.. పైఅధికారులకు చెప్పాం అంటూ నెల రోజులు గడిపిన కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాదారులకు అధికారులు అండగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నా అధికారుల్లో చలనం లేదు.

స్థానికంగా పెద్దఎత్తున చర్చ..

పేదలు ఇళ్లు నిర్మించుకునే సమయంలో పలు రూల్స్ పేరుతో కూల్చివేతలు చేపట్టే టౌన్ ప్లానింగ్ అధికారులు.. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ రోడ్డు కబ్జా అయితే మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. పత్రికల్లో వస్తున్న కథనాలతో స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నా.. పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా ఎలాంటి స్పందన లేకపోవడంపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కబ్జాను పరిశీలించినట్లు సమాచారం..

నెల రోజులుగా సాగుతున్న ఈ కబ్జా వ్యవహారంపై చివరగా శుక్రవారం జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించినట్లు సమాచారం. జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి రోడ్డు కబ్జాను పరిశీలించి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. రోడ్డు పరిశీలనకు వచ్చిన అధికారి నిమిషాల వ్యవధిలోనే అక్కడి నుంచి వెళ్లిపోయారని బాధితులు ఆరోపించారు. కనీసం సమస్యను వివరించే అవకాశం ఇవ్వకుండా వెళ్లిపోయారని వారు ఆరోపిస్తున్నారు. సదరు అధికారిని వివరణ కోసం సాక్షి ఫోన్‌లో సంప్రదించగా అక్కడికి వెళ్లలేదని సమాధానం ఇచ్చారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ రోడ్డును పరిరక్షించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

అధికారులు అలసత్వం వీడాలి



రోడ్డు కబ్జాపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. శుక్రవారం కబ్జా పరిశీలనకు వచ్చిన అధికారి తీరు మమ్మల్ని ఆశ్చర్యానికి గురిచేసింది. కనీసం మాతో మాట్లాడకుండా ముఖం చాటేసుకొని వెళ్లిపోయారు. ఇప్పటికైనా అధికారులు అలసత్వం వీడాలి.

– కందాడి సుధాకర్‌రెడ్డి, కాలనీవాసి

నకిలీ పత్రాలు సృష్టించారు



ఆ రోడ్డు వెంట కాలనీకి చెందిన 12 మంది ప్లాట్లు ఉన్నాయి. అందరి సేల్ డీడ్‌లలో 40 ఫీట్ల రోడ్డు ఉంది. 30 ఫీట్లు ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించి నిర్మాణదారుడు కబ్జాకు తెర లేపాడు. రోడ్డు కబ్జా చేస్తూ నిర్మించిన ప్రహరీని సాకుగా చూపుతూ కబ్జాదారుడు 10 ఫీట్లు ముందుకు వచ్చి ప్రహరీ నిర్మించాడు.

– పామిరెడ్డి వెంకటరెడ్డి, కాలనీవాసి

ముంపు సమస్యను పరిష్కరించాం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ముంపు సమస్యకు పరిష్కారం దాదాపు పూర్తయ్యిందని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. వీఎస్ కాలనీ సెయింట్ ఆన్స్ కాలేజీ వద్ద రూ.45 లక్షలతో చేపట్టే బాక్స్‌డ్రైన్ పనులను స్థానిక కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు నాలుగేళ్ల క్రితం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు కాలనీలు చిన్నపాటి వర్షానికి ముంపునకు గురయ్యేవన్నారు. కాలనీల్లో బాక్స్‌డ్రైన్లు, నాలాల విస్తరణ చేపట్టడంతో ప్రస్తుతం 90 శాతం కాలనీల్లో ముంపు సమస్య తప్పిందన్నారు. కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, జీవీఎస్ సతీష్‌కుమార్, రాముయాదవ్, పిట్ల శ్రీనివాస్, సత్యమూర్తి, సత్యనారాయణ, బాబు, కోళ్ల వెంకటేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

మౌలాలి: రాజకీయాలకు తావులేకుండా మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. మౌలాలి డివిజన్ కృష్ణనగర్‌లో రూ.70 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈఈ లక్ష్మణ్, డీఈ మహేష్, ఏఈ మధురిమ, నాయకులు అమీనుద్దీన్, జీఎస్‌వీ.సతీష్‌కుమార్, పిట్ల శ్రీనివాస్, రాముయాదవ్, సత్తయ్య, నర్సింగ్‌రావు, సంతోష్‌నాయుడు, భాస్కర్, ఇబ్రహీం, షైజల్, ఆదినారాయణ, చందు, దినేష్, షకీల్, నవాబ్, ఇర్ఫాన్, సంతోష్‌గుప్తా, శ్రీనివాస్, నాగరాజు, మహమూదబేగం, జాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: తల్లీబిడ్డల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. మల్లాపూర్ సూర్యనగర్ పట్టణ ఆస్పత్రిలో డెలివరీ అయిన వస్తం మైసమ్మ, లక్ష్మికి కేసీఆర్ కిట్‌ను శనివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఆస్పత్రులను పటిష్టం చేయడమే కాకుండా నాణ్యమైన చికిత్స అందిస్తోందన్నారు. గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నారన్నారు. మల్లాపూర్ ఇన్‌చార్జి డాక్టర్ మాధవి, ఫార్మసిస్ట్ రాకేష్, కాలనీవాసులు పద్మారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ముత్యాలు, పీఆర్.ప్రవీణ్, రమేష్, శ్రవణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

నిధులున్నా.. పనులెందుకు ఆలస్యం?



రోడ్డు పనులు చేపట్టాలంటూ ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

రామంతాపూర్: ఇందిరానగర్ డీమార్ట్ లైన్, ఏడీఆర్ఎం ఆస్పత్రి నుంచి ఓల్డ్ రామంతాపూర్ వరకు నిర్మించతలపెట్టిన రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు శనివారం ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్లు వేసేందుకు రూ.57 లక్షలు మంజూరైనా స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో పనులు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. వారం రోజుల్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆమె హెచ్చరించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వర్‌రావు, రాధ, మంజుల, మధుసూదన్‌రెడ్డి, ప్రదీప్, రాజ్, శ్రీకాంత్, చందు, కుమార్ ఉన్నారు.

శ్రీవారి సేవలో..



హబ్సిగూడ: తిరుమల తిరుపతిలో వేంకటేశ్వర స్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ బీవీ.చారి, నందికంటి శివ, వినీష్‌రెడ్డి, కొంపల్లి రవీందర్‌రెడ్డి, సాయి ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్య శిబిరంలో మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు తదితరులు

మౌలాలి: దీనదయాళ్‌నగర్ కమ్యూనిటీ హాలులో ఉచిత వైద్య శిబిరం, కేన్సర్ స్క్రీనింగ్‌ను శనివారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్‌రావు, వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. రోటరీ గ్లోబల్ విజార్డ్స్, మల్లారెడ్డి ఆస్పత్రి సహకారంతో డెంటల్, కార్డియో, జనరల్, కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఓపెన్ ఎన్‌జీవో రమణారెడ్డి ఉచితంగా మందులను అందజేశారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్, బీజేపీ నాయకులు సదానందగౌడ్, సుబ్బారావు, హన్మంతరావు, రవియాదవ్, రమణారెడ్డి, ఉమామహేశ్వరి, నర్సింగ్‌రావు, రోటరీ క్లబ్ సభ్యులు ఫణిమాలిని, శ్రీవర్ధన్, సురేష్, అనిల్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులూ మొద్దు నిద్ర వీడండి

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్– అన్నపూర్ణ కాలనీకి వెళ్లే దారిలో పది రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. విషయం తెలుసుకున్న బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాష్ ఆధ్వర్యంలో డ్రైనేజీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మొద్దునిద్ర వీడాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్‌గౌడ్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, ఉప్పల్ మహిళా కన్వీనర్ అనితారెడ్డి, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, యోగేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజిరెడ్డి, మంజువాణి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నేతలు

ఏ సమస్య ఉన్నా అధికారులను సంప్రదించాలి



మాట్లాడుతున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: ప్రజలకు మెరుగైన సేవలు, మౌలిక సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో ఇళ్లు, ప్లాట్ల పూర్తి సమాచారాన్ని అత్యాధునిక టెక్నాలజీతో జియో ట్యాగింగ్ చేసి భవనాలకు ఎంత పన్ను వసూలు చేయాలని నిర్ణయించడం జరుగుతుందని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. వివిధ శాఖల అధికారులతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహ, వాణిజ్య కేటగిరీలో శాస్త్రీయత లేకపోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని, ప్రభుత్వ రికార్డుల్లో రెసిడెన్షియల్ ప్రాపర్టీగా కొనసాగుతూ.. కమర్షియల్‌గా మారినా పాతపద్ధతిలోనే పన్నులు వసూలు చేస్తుండటంతో ఆదాయం కోల్పోవడానికి కారణం అవుతోందన్నారు. కొందరు లేనిపోని ఆరోపణలు ప్రజల్లో సృష్టిస్తూ గందరగోళానికి గురిచేస్తున్నారని, ఈ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఆస్తిపన్ను చెల్లించే విషయంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా కార్యాలయానికి వచ్చి అధికారులతో సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి, మేనేజర్ జ్యోతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జానకి, సీనియర్ అసిస్టెంట్ జగన్‌మోహన్, రెవెన్యూ సిబ్బంది, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

కంటి శిబిరానికి స్పందన



మౌలాలి: డివిజన్ డిఫెన్స్ కాలనీ నార్త్ పార్కులో ఉచిత కంటి శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. పార్కుకు వచ్చే వాకర్స్ అధిక సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకున్నారు. పోలీస్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. పోలీస్ ఐ ఆస్పత్రి సిబ్బంది విక్రమ్, సురేష్, స్వాతి, వాకర్స్ విజయ్‌కుమార్‌రెడ్డి, గోపాలకృష్ణ, కేవీ.రావు, కృష్ణచైతన్య, శేషయ్య, సాయి, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



గో సంరక్షణ అభినందనీయం



మచ్చబొల్లారంలోని గోశాలలో మురళీధర్‌రావు

అల్వాల్: మచ్చబొల్లారంలోని గోవింద గోపాల గౌరి గోశాలను బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్‌రావు శనివారం సందర్శించారు. గోశాలలో అరుదైన గోవులను సంరక్షిస్తున్నారని నిర్వాహకుడు శ్రీనివాస్‌రాజును అభినందించారు. గోవులను సంరక్షించడం బాధ్యతగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మన్నె అంజయ్య, మల్లికార్జున్‌గౌడ్, రాహుల్, రాంచందర్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ గ్రామీణ అభివృద్ధి సదస్సు



డాక్టర్ సుధాకర్‌రెడ్డికి మెమెంటో అందజేస్తున్న సదస్సు నిర్వాహకులు

అల్వాల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొ బి.సుధాకర్‌రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకాల పనితీరు విశ్లేషణ సదస్సు శనివారం ముగిసింది. దేశంలోని పలు విశ్వవిద్యాలయాల నుంచి గ్రామీణ అభివృద్ధిపై పరిశోధన చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు సదస్సులో పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొ.ఎం.రాములు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ, ఎస్.రమేష్, డాక్టర్ చంద్రయ్య, డాక్టర్ పి.రవీందర్, డాక్టర్ బ్రిజేష్, డాక్టర్ సంఘి రమేష్, డాక్టర్, ఏ.రచన, డాక్టర్ జగన్ పాల్గొన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు



పవన్ కళ్యాణ్



సందీప్

ఉప్పల్: గంజాయి సేవించడమే కాకుండా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఉప్పల్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దాదాపు 800 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల ప్రకారం.. యాదాద్రి జిల్లా గుండాల మండలం, సుద్దాల గ్రామానికి చెందిన కొండ పవన్ కళ్యాణ్(22) ఘట్‌కేసర్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. జనగాం జిల్లా ఘనపురం ప్రాంతానికి చెందిన నీలం సందీప్(22) విద్యార్థి. నాచారం హెచ్ఎంటీ కాలనీలో నివాసముంటున్నాడు. ఇద్దరు కలిసి ఆంధ్రాలోని అరకు నుంచి తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి నగర శివారు ప్రాంతాల్లోని విద్యార్థులకు విక్రయిస్తుంటారు. ఇదేక్రమంలో శనివారం ఉప్పల్ బగాయత్‌లో గంజాయి విక్రయిస్తున్నారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్లు చెప్పారు. వారి వద్ద నుంచి 800 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

డ్రగ్స్‌తో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఆచార్య లింబాద్రి

కుషాయిగూడ: డ్రగ్స్ దూరంగా ఉండేలా చిన్ననాటి నుంచే అవగాహన కల్పించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి అన్నారు. ధర్మసేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం చర్లపల్లి పారిశ్రామికవాడలోని సీఐపీ ఆడిటోరియంలో నిర్వహించిన యువత– సాధికారత సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డ్రగ్స్‌తో పాటు సైబర్ నేరాలకు యువత పాల్పడుతున్న ఘటనలు తరచూ చోటుచేసుకోవడం బాధాకరం అన్నారు. యువతలో చైతన్యం నింపేందుకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు మద్దతుగా పనిచేయాలన్నారు. సీఐపీ అధ్యక్షుడు గోవిందారెడ్డి, నిషాంత్‌రెడ్డి, ధీర, రమణి, వికాస్, భారత్, మనిందర్, జైనిక్ పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

మల్లాపూర్: మల్లాపూర్ రిజర్వాయర్ ఇన్‌లెట్, అవుట్‌లెట్ వాల్వ్ మరమ్మతుల కారణంగా ఆదివారం పలు కాలనీల్లో తాగునీటి సరఫరా ఉండదని డిప్యూటీ జీఎం సతీష్‌కుమార్ తెలిపారు. నాచారం రాంరెడ్డినగర్, నాచారం ఓల్డ్ విలేజ్, ఎర్రకుంట, హెచ్ఎంటీ నగర్, వీఎస్టీ కాలనీ, స్నేహపురి కాలనీ, భవానీనగర్, ఎన్టీఆర్ నగర్, మల్లాపూర్, దత్తాత్రేయనగర్, చాణిక్యపురి కాలనీల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఉప్పల్ శివాలయంలో అన్నదానం



ఉప్పల్ శివాలయంలో నిర్వాహకులు బలవంతచారి



అల్వాల్‌లోని బాలాజీ ఆలయంలో అన్నదానం

ఉప్పల్: ఉప్పల్ శివశంకర మహామాయి ఆలయంలో పుష్యమాస సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. నిర్వాహకులు బలవంతచారి మాట్లాడుతూ ప్రతినెలలో ఒక్కసారి ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఉంటుందన్నారు. భిక్షపతి, శ్రీను, రాజగోపాల్, విజయ్ చొల్లటి పురుషోత్తంచారి, బ్రహ్మచారి, మేకల దయాసాగర్‌రెడ్డి, డాక్టర్ శిల్పారెడ్డి, పవన్, పాపయ్య పాల్గొన్నారు.

అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో..

అల్వాల్/గౌతంనగర్: అమావాస్య సందర్భంగా అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం పూజలు నిర్వహించారు. కునుగుండ్ల చంద్రారెడ్డి జ్ఞాపకార్థం తనయుడు మల్లారెడ్డి అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ రాజా సంజయ్‌గోపాల్ సైందార్, బద్రినాథరెడ్డి, గోపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, మంజుల, ఆలయ సిబ్బంది సురేందర్‌రెడ్డి, శివరామకృష్ణ, రామారావు ఉన్నారు.

గౌతంనగర్‌లో..

దుర్గా భవానీ ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. మధుసూదననగర్‌లోని జైన్ మందిర్ వద్ద మల్కాజిగిరి జైన్ మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.